క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన రామాలయం చైర్మన్



చైర్మన్ పొందూరి రమేష్‌ను సన్మానించిన గ్రామస్తులు

చిలుకూరు: కొత్త చిలుకూరులోని రామాలయ నూతన చైర్మన్‌గా పొందూరి రమేష్ మంగళ వారం ఆలయ ఆవరణలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేరేడుచర్ల: మండలం పరిధిలోని దిర్శించర్ల గ్రామంలో గల 33/11కేవీ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యే సబ్‌స్టేషన్లలో బుధవారం మరమ్మతులు చేపడుతున్నందున ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హుజూర్‌నగర్ ఏడీఈ సక్రునాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల్లోని దిర్శించర్ల, పెంచికల్ దిన్నె, కల్లూరు, పాలకీడు, అలింగాపురం, గడ్డిపల్లి, కల్మలచెరువు, గానుగుబండ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్

మఠంపల్లి: ఉగాది పండుగను పురస్కరించుకుని మఠంపల్లి మండలంలోని చెన్నాయిపాలెం గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి మాజీ సర్పంచ్ భూక్యా నాగునాయక్, మాజీ ఉప సర్పంచ్ భూక్యా విజయానాగు నాయక్ దంపతులు దుస్తులు(యూనిఫాం) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ఉగాది పండుగ రోజు పంచాయతి సిబ్బందికి దుస్తులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కుర్రి చిన్న యేసు, కుర్రి గురువయ్య, అవిరేణి గోపి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గరిడేపల్లి: అభివృద్ధికి ఆకర్షితులయ్యే కాంగ్రెస్‌లో చేరుతున్నారని మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం వారి సమక్షంలో గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండ నర్సిరెడ్డి, సైదులు, రాములు, సంతు, రవి, నగేష్, అనిల్, కోటయ్య, వెంకన్న, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మోతె: ఉగాది పండుగ సందర్భంగా మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో మంగళవారం గ్రామ స్థాయి కబడ్డీ పోటీలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యవకులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన

తిరుమలగిరి : శ్రీ సీతారాముల నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల సంఘం, యాదవ సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, సామ ఆంజనేయులు, రాపాక సోమేష్, పాలెపు చంద్రశేఖర్, తునికిపాటి రాంబాబు, దారం వెంకన్న, గజ్జెల శేఖర్, ఈశ్వరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా ఉగాది వేడుకలు



మేళ్లచెరువు: పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



నేరేడుచర్ల: శివాలయంలో పంచాంగం చదువుతున్న వేద పండితులు

చిలుకూరు: మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో మంగళవారం ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయాల్లో పూజారులు పంచాగ శ్రవణం చదివి వినించారు.

మునగాలలో..

మునగాల: ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయం, శ్రీవెంకట కనకదుర్గ దేవాలయం, రామాలయం, శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయం, రేపాలలోని శ్రీలక్ష్మినరసింహ దేవాలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. బరాఖత్‌గూడెంలోని శ్రీస్వయంభూ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో లక్షమల్లె పుష్పార్చన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కనుల పండువగా జరిపించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పాలిశెట్టి శ్రీనివాస్, కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకుడు కందాళ శ్రీనివాసాచార్యులు, అర్చకులు ప్రశాంతాచార్యులు, పృథ్వీచార్యులు, మరియు భక్తులు పాల్గొన్నారు.

ఉగాది పచ్చడి పంపిణీ

మోతె: మండల కేంద్రంలో మంగళవారం రెడ్‌బుల్స్ యూత్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామస్తులు, ప్రయాణికులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం యూత్ సభ్యులు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో బొడ్డు హరికృష్ణ, లచ్చుమళ్ల రాజు, లచ్చుమళ్ల అనిల్, బొడ్డు సందీప్, అప్పల గణేష్, దేశబోయిన నాగరాజు, నకిరకంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో..

గరిడేపల్లి: మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం పురోహితులు కొంపల్లి కృష్ణశాస్త్రి, సుదర్శన శ్రీనివాసులచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ పెండెం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, బండ నర్సిరెడ్డి, నల్లజాల రామారావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో శివాలయం చైర్మన్ నలజాల రామారావు, నరసింహస్వామి దేవాలయం చైర్మన్ మండాది వెంకయ్య, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, రావుల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



మోతె: ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న రెడ్‌బుల్స్ యూత్ సభ్యులు



గరిడేపల్లి: పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామ పెద్దలు

నడిగూడెంలో..

నడిగూడెం: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా నడిగూడెం, సిరిపురం శ్రీకోదండరామస్వామి ఆలయాల్లో అర్చకులు పంచాంగం చదివి వినిపించారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల: ఉగాది పండుగ సందర్భంగా మండల పరిధిలోని దేవాలయాలు, శివాలయాల్లో భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేద పండితులు పంచాంగం చదివి వినిపించారు. ఆయా కార్యక్రమాల్లో నేరేడుచర్ల శివాలయ కమిటీ చైర్మన్ రాచకొండ రాంకోటేశ్వర్‌రావు, సీతారాంరెడ్డి, రాచకొండ రాంమోహన్‌రావు, నాగండ్ల శ్రీధర్, వెంకన్న, శ్రీనివాస్‌రావు, రమణారావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, విశ్వనాథం తదితరులున్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్: ఉగాది పండుగను మంగళవారం హుజూర్‌నగర్‌లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో పూజారులు పంచాంగం చదివి వినిపించారు. ఆయా కార్యక్రమాలలో ఆలయాల పూజారులు, పాలకవర్గ సభ్యులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు: ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు దేవాలయాల్లో, ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షడ్రుచులతో ఉగాది పచ్చడిని తయారు చేసుకుని ఆరగించారు. సాయంత్రం దేవాలయాల్లో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు.

వేద పాఠశాలలో పంచాంగ శ్రవణం

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలోని వేద పాఠశాలలో ఉగాది పండుగను పురస్కరించుకుని మంగళవారం వేద విద్యార్థులు ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫణికుమార్‌శర్మ పంచాంగ శ్రవణం గావించారు. కార్యక్రమంలో స్థానికులు, వేద విద్యార్థులు పాల్గొన్నారు.



మట్టపల్లిలో వేదపారాయణం చేస్తున్న వేద విద్యార్థులు



హుజూర్‌నగర్: వేణుగోపాలస్వామి ఆలయంలో..



నడిగూడెం: శ్రీకోదండరామస్వామి ఆలయంలో ..



హుజూర్‌నగర్: కనకదుర్గ ఆలయంలో పంచాంగం చదువుతున్న పూజారి



మునగాల: అయ్యప్ప దేవాలయంలో పంచాంగం చదివి వినిపిస్తున్న ఆలయ పూజారి



చిలుకూరు: పంచాగం చెబుతున్న పూజారి అనంతకృష్ణమాచార్యులు

నిరుపయోగంగా తాగునీటి ట్యాంకులు

మునగాల: మునగాల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో కొన్నేళ్ల కితం తాగునీటి కోసం వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన తాగునీటి ట్యాంకులు నిరుపయోగంగా మారాయి. మునగాలలో స్థానిక మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, పోలీస్ స్టేషన్ వెనుక భాగాన నీటి ట్యాంకులకు చుట్టూ నల్లాలు ఏర్పాటు చేశారు. కానీ ఏనాడు ఇవి పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడలేదు. ఇప్పటికైనా మిషన్ భగీరథ నీటిని లేదా గ్రామ పంచాయతీ సరఫరా చేసే నీటిని ఈ ట్యాంకుల ద్వారా పంపిణీ చేస్తే వేసవిలో నీటి ఎద్దడిని అరికట్టవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



మునగాలలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి ట్యాంకు

ఘనంగా ఆంజనేయస్వామికి ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్: మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం ఆంజనేయస్వామికి ఆకుపూజను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పంచాగాన్ని ఆవిష్కరించి ఉగాది వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



ఆకుపూజలో పాల్గొన్న భక్తులు

చలివేంద్రాలు ప్రారంభం



చిలుకూరు: చలివేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు



హుజూర్‌నగర్: చలివేంద్రం ప్రారంభిస్తున్న సీఐ చరమంద రాజు

చిలుకూరు: పాత చిలుకూరు హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ గరిణె శేష గిరిరావు, పీఏసీఎస్ డైరక్టర్ బెల్లంకొండ సైదులు, బీజేపీ నాయకుడు ఓరుగంటి కిట్టు ప్రారంభించారు. కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్‌లో అపరంజి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిగ పంపిణీని మంగళవారం సీఐ చరమందరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బలరాంరెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కల్యాణ మండప నిర్మాణానికి విరాళం

నడిగూడెం: మండల కేంద్రంలోని శ్రీకోదండరామస్వామి ఆలయానికి అనుబంధంగా కల్యాణ మండప నిర్మాణానికి వరంగల్ పట్టణానికి చెందిన జల్లా నాగేశ్వరరావు, మనిమాల దంపతులు మంగళవారం రూ.1.11 లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. తన తల్లిదండ్రులు జల్లా కేశవయ్య, చూడమ్మ జ్ఞాపకార్థంగా విరాళం అందజేసినట్లు దాత జల్లా నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ చైర్మన్ బి. వెంకటరత్నం, సభ్యులు చెన్నూరు బాబు, కొండా వెంకన్న, గజ్జి అప్పారావు, బి. మహేష్, వి. దయాకర్ అభినందించారు.



చెక్కు అందజేస్తున్న జల్లా నాగేశ్వరరావు, మనిమాల దంపతులు

పంచలోహ అలంకార వస్తువుల బహూకరణ

హుజూర్‌నగర్: మండల పరిధిలోని శ్రీపడిగరాయి గుట్ట స్వయంభు శ్రీలక్ష్మీనృసింహస్వామి వారికి పట్టణానికి చెందిన నాగారపు రమేష్, నర్మద దంపతులు, వారి కుమార్తె డాక్టర్ మౌళిక, కుమారుడు ఠాగూర్‌లు రూ.లక్ష విలువ గల పంచలోహాలతో చేసిన కిరీటాలు, అభయ హస్తాలు, వక్షస్థలము, పాదాలు, సప్తముఖ నాగేంద్రుడికి పడగను మంగళవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి వారు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పాలకవర్గం వారిని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి నర్సింహామూర్తి, పాలకవర్గ సభ్యులు శాగంరెడ్డి కృష్ణారెడ్డి, జి. వెంకటరెడ్డి, పి. వెంకటేశ్వరరావు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



పంచలోహ అలంకార వస్తువులను అందజేస్తున్న దాతలు

ఐరిష్ విధానంతో దళారులకు చెక్ !

అర్వపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దళారి వ్యవస్థను కట్టడి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ సీజన్ నుంచి కొత్తగా ఐరిష్(కనుపాప) విధానం తీసుకొచ్చారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని 19 కొనుగోలు కేంద్రాలకు ఐరిస్ సామగ్రి అందజేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తెచ్చిన రైతుల ఐరిష్ తీసుకుంటున్నారు. ఈ విధానంతో అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది. ఏపీఎం వలిశెట్టి మల్లేష్ అన్నికేంద్రాలకు తిరుగుతూ ఐరిస్‌పై నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్నారు. పారదర్శకంగా ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం ఐరిష్ విధానాన్ని అమలు చేస్తోందని చెప్పారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం రాత్రి తిరుమలగిరిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. మైనార్టీలు ఆర్థికాభివృద్ధి సాధించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, కౌన్సిలర్లు భాస్కర్, బత్తుల శ్రీను, ప్రియలతారాము గౌడ్, సంకెపల్లి కొండల్‌రెడ్డి, ఎల్సోజు నరేష్, సుంకరి జనార్దన్, పేరాల వీరేష్, ఎండీ.హఫీజ్, రాపాక సోమేష్, కందుకూరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : సూర్యాపేటలోని మానసనగర్ వద్ద ఈ నెల 4న జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతూ మృతిచెందిన జాజిరెడ్డిగూడెం ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయం ఉపాధ్యాయిని కలకోట్ల లావణ్య కుటుంబానికి మంగళవారం పీఆర్‌టీయూ టీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు డి.మహేష్, జిల్లా కార్యదర్శి ఎం.రాము, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.యల్లయ్య, వి.సైదులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భాస్కర్, జితేందర్, దాచేపల్లి వెంకన్న, తిరుమని యాదగిరి, నర్సయ్య, వెంకన్న, సాయిలు, యాదగిరి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని మతాలకు గౌరవం

భానుపురి : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని మతాలకు గౌరవం ఉంటుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని అరాఫత్ మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, సీనియర్ నాయకులు గట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

ముస్లింలకు ఇఫ్తార్ విందు



పాలకవీడు: జాన్‌పహాడ్ మసీదులో ఇఫ్తార్‌లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ముస్లింలు



నేరేడుచర్ల: ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చినవెంకట్‌రెడ్డి తదితరులు

పాలకవీడు: మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌వీ సుబ్బారావు సోమవారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ భూక్యా గోపాల్, మాలోతు మోతీలాల్, డెక్కన్ సిమెంట్ పరిశ్రమ సీజీఎం నాగమల్లేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తీగల శేషురెడ్డి, మైనారిటీ నాయకులు ఎస్‌కే సైదులు, బాలసైదా పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల: నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డులో గల పెద్ద మసీదు, పోస్టాఫీసు రోడ్డులో గల రహమానియా మసీదు, రాజీవ్‌నగర్, ఎన్‌టీఆర్ నగర్‌లలోని మసీదుల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాషా, నాయకులు రాంరెడ్డి, పాండునాయక్, సురేష్‌రెడ్డి, శంకరాచారి, అజయ్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, సైదానాయక్, గణేష్‌రెడ్డి, మాలాద్రి, శ్రీను, రామకృష్ణ, మసీదు కమిటీ సభ్యులు ఇబ్రహీం, ఖాదర్‌ఖాన్, హుస్సేన్, ఇంతియాజ్, ఖలీం, ఖాజావలి, జానీ తదితరులు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతవుతున్న హరితహారం చెట్లు

- రోడ్ల వెంట చెట్లకు నిప్పుపెడుతున్న ఆకతాయిలు



దొండపాడు శివారులో రహదారి పొడవునా కాలుతున్న హరితహారం చెట్లు

హుజూర్‌నగర్: పర్యావరణ సమతుల్యతను కాపాడటం, పచ్చదనం పెంచడం కోసం గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ప్రస్తుతం చెట్లుగా మారాయి. నీడను పంచే ప్రస్తుత సమయంతో కొందరు చేస్తున్న పనులకు అవి అగ్నికి ఆహుతవుతున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామ శివారులో హరితహారం చెట్లకు కొందరు అగ్గి పెట్టడంతో అవి బుగ్గిగా మారుతున్నాయి. కొందరు కావాలనే చెట్లను తగలబెడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెట్లను కాల్చడంతో దట్టంగా వస్తున్న పొగ కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పర్యావరణ సమతుల్యతకు మూల స్తంభమైన చెట్లను కాల్చడం, నరకడం వల్ల భూతాపం రెట్టింపై రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని పలువురు పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి కాలంలో ఎండలు మండుతుండడం, భూగర్భజలాలు అడుగంటుతుండడంతో చెట్లను కాపాడాల్సింది పోయి ఉన్న చెట్లకు నిప్పు పెట్టడమనేది సహించరాని విషయం అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల శివార్లలోని హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతవుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి హరితహారం చెట్లకు నిప్పు పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి



రహదారి వెంట నాటిన మొక్కలను కాపాడడంతో చెట్లుగా మారాయి. ఈ చెట్లను కాల్చడం వల్ల దట్టమైన పొగ వస్తోంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు పక్కన పెంచుతున్న చెట్లను తగలబెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.

– కిరణ్, ప్రైవేట్ టీచర్, చింతలపాలెం